


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 04 జూన్ 2025 పేజీలు 07

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


వ్యాధుల నియంత్రణపై

## ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలం సమీపిస్తున్నందున జిల్లాలో కీటకజనిత వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ జీతో కలిసి గూగుల్ మీట్ ద్వారా పంచాయతీరాజ్, మున్సిపల్, సంక్షేమం, వెనుకబడిన తరగతులు అభిశృద్ధి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖల అధికారులు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, విద్య, వైద్య శాఖల అధికారులు, వైద్యాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగితా..2లో




జిల్లాలో బడి బాట కార్యక్రమాన్ని

## పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి విద్యాశాఖ, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, కార్మిక, మహిళ శిశు సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనారిటీ, గిరిజన సంక్షేమ, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, గ్రామాలలో గల ప్రతి ఇంటిని సందర్శించి 5 సంవత్సరాల వయసు నిండిన వారిని గుర్తించి పాఠశాలలకు పంపించే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గడప గడప కార్యక్రమం నిర్వహించి అంగన్వాడీలలో 5 సంవత్సరాల వయసు గల వారిని గుర్తించాలని, పరిశ్రమలలో, ఇటుక బట్టీలలో, హోటళ్లలో పనిచేసే బాల కార్మికులను గుర్తించాలని, ( మిగితా...2లో )



నీటి సంరక్షణ కొరకు

## జల్ సంచాయ్ - జన్ భగీదారి

**- జల్ శక్తి శాఖ మంత్రిసి.ఆర్.పాటిల్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

జల సంరక్షణ కార్యక్రమాన్ని జాతీయ ప్రాధాన్యతగా మార్చాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ సంచాయ్ – జన్ భగీదారి కార్యక్రమం ద్వారా కృషి చేస్తుందని జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్ అన్నారు. మంగళవారం న్యూ ఢిల్లీ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ శక్తి మంత్రి మాట్లాడుతూ దేశంలో జల



మిగితా..3లో


సాంకేతిక పరిజ్ఞానాన్ని

## పూర్తిగా వినియోగించుకోవాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

పోలీసు సిబ్బంది నూతన సాంకేతికత పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో



వినియోగించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.పెరుగుతున్న సైబర్ నేరాల ను అడ్డుకునేందుకు,సైబర్ నేరగాలను పట్టుకునే దిశగా ఇండియన్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ వారు డిజిటల్ ఇన్వెస్టిగేషన్ అండ్ సైబర్ ఫోరెన్సిక్ ( మిగితా..3లో )

భూభారతి చట్టంతో

## భూ సమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల



భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పాఠశాలలో తరగతి గదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్ధావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# గద్దల్లా తన్నుకుపోతున్నారు



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 279 | Modela | Irrigation Projects | 59/అ | 7.0300 | చెరువు/Tank/Reservoir | చెరువు/పెద్ద చెరువు |
| 280 | Modela | Irrigation Projects | 60 | 8.2400 | చెరువు/Tank/Reservoir | చెరువు/పెద్ద చెరువు |

Showing 271 to 280 of 360 entries

Previous 1 ... 27 28 29 ... 36 Next

Disclaimer - The information provided online is updated, and no physical visit is required.

**- ఇరిగేషన్ కెనాల్ ధ్వంసం**
**- గుట్టకు తూట్లు... రోడ్లు మాయం**
**- అనుమతి లేని వెంచర్లు**
**- రియల్ మాఫియా ఆగడాలు**
**- 'మామూలు' గా తీకుంటున్న మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు - కబ్జా కోరల్లో చిక్కుకున్న సర్వే నం. 59 లోని ప్రభుత్వ భూమి.**

**లక్షెట్టిపేట, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్:** అనగనగా.. అక్కడ ఒకప్పుడు ఓ గుట్ట ఉండేది! ఓ కాలువ ఉండేది ! ఓ చెరువు ఉండేది! ఓ రోడ్డు ఉండేది ! అన్నట్టుగా ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ స్థలాలు మాయమవుతున్నాయి.

అంతా నా ఇష్టం.. ఎడాపెడా ఏం చేసినా.. అడిగేదెవడ్రా నా ఇష్టం.." అంటూ ఓ సినీ గేయ రచయిత కలం నుంచి జాలువారిన గీతం లక్షెట్టిపేటలో కొనసాగుతోన్న రియల్ మాఫియా తీరుకు అద్దం పట్టినట్లు సరిపోతోంది. ఖాళీ జాగా కనిపిస్తే చాలు, అది ప్రభుత్వందా...? ప్రజలదా..? అన్న మీమాంస కూడా అవసరం లేదు.. అందినకాడికి ఆక్రమించుకోవడం. కోట్లాది రూపాయలు వెనుకేసుకోవడం ఇక్కడి పలువురు రియల్ వ్యాపారులకు నిత్యకృత్యంగా మారింది. ఖాళీస్థలాలను దురాక్రమణ చేయడంతో పాటు ప్రకృతిని ధ్వంసం చేస్తూ తమ జేబులు నింపుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ వెంచర్లపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు మాత్రం 'మామూలు' గానే తీసుకుంటున్నారనే విమర్శలున్నాయి. అనుమతులు లేకుండా వెంచర్లు వేసి ఫ్లాట్స్ అమ్ముతున్నప్పటికీ మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారన్న అపవాదును ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారుకొందరైతే, రైతన్నలకు అసరాగా నిలుస్తోన్న ఇరిగేషన్ కాలువను ధ్వంసం చేసి, అక్రమ వెంచర్లను వేసి, విక్రయాలు సాగిస్తోన్న వారు మరికొందరు. తమ అక్రమ కార్యకలాపాలకు మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన పలువురు అధికారులు, సిబ్బందిని నయానో భయానో ఒప్పించి మరీ ఆక్రమణల పర్వాన్ని కొనసాగిస్తున్నట్లు విమర్శలున్నాయి.

## డీ టీ సీ పీ అనుమతులేవి..?

మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సైతం వెంచర్ వేయాలంటే ముందుగా రెవెన్యూ, పంచాయతీ లేదా మున్సిపల్, ఇరిగేషన్ శాఖలను రియల్ మాఫియా ముందుగా సంప్రదించి, చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకుని వెంచర్లు వేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే మినహాయించి తమ విధులను ఆయా శాఖల అధికారులు నిర్వహించడం లేదంటే ఏ స్థాయిలో రియల్ ఎస్టేట్ వ్యాపార వర్గాలు అధికారులతో అంటకాగుతున్నాయో ఊహించవచ్చు. డిటిసిపి లే అవుట్ పేరిట దర్జాగా ప్లాట్స్ అమ్ముతున్నారు కానీ లక్షెట్టిపేట మండలంలో ఒక్క డీటీసీపీ లే అవుట్ వెంచర్ కూడా లేకపోవడం గమనార్హం. వెంచర్లలో ఒక్కో ప్లాట్ ను రూ. 14 నుంచి 20 లక్షల వరకు అమ్ముతున్నారు. కమీషన్ ఏజెంట్స్ ను నియమించుకుని కనీసం ఆ వెంచర్ కు సంబంధించిన సర్వే నంబర్స్ కూడా పాంప్లెట్ పైన లేకుండా జాగ్రత్తలు తీసుకుని ప్లాట్స్ విక్రయ వ్యాపారం నడిపిస్తున్నారు. సర్వే నెంబర్ ఉంటే దాంట్లో ప్రభుత్వ భూమి ఉందా? పక్కన ఉన్నటువంటి భూమి ప్రభుత్వానిదా? కాదా? అనే అవగాహన కూడా ప్రజలకు లేకుండా చేస్తున్నారు. రియల్ మాఫియా కు అనుకూలముగా రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ప్రజలు మోసపోతున్నారు.

## మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్‌లు ఏం చేస్తున్నట్టు?

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ వెంచర్లు వెలుస్తున్నప్పటికీ మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎందుకు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో మోదెల శివారులో వేసిన ఓ అక్రమ వెంచర్ ను అప్పటి మున్సిపల్ కమీషనర్ రాజలింగు, మండల ప్రత్యేకాధికారి వీరయ్య లు దగ్గర ఉండి అక్రమ వెంచర్ పిల్లర్స్ ను కూలగొట్టించారు కానీ ఇప్పటి మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ ఎందుకు అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవడం లేదో వెల్లడించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపల్ కమీషనర్ కు రియల్ ఎస్టేట్ మాఫియాతో ఏమైనా సంబంధం ఉందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా, రెవెన్యూ శాఖ ఉలుకు పలుకు లేకుండా ఉంటుంది. మండలంలోని ప్రభుత్వ భూములను రియల్ వ్యాపారులు కబ్జా చేస్తున్నప్పటికీ మాకేంటి? అన్నట్టు మొద్దు నిద్రలో ఉంటుందనే విమర్శలున్నాయి. గుడ్డిలో మెల్లలాగా చిన్ననీటి పారుదల శాఖ మాత్రం తమ కాలువలు ధ్వంసం చేస్తున్న రియల్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని గుర్తు తెలియని వ్యక్తుల పేరిట పోలీసులకు ఫిర్యాదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. గతేడాది డిసెంబర్ 6న స్థానిక కస్తూరిభా పాఠశాల సమీపంలో కొందరు గుర్తు తెలియని రియల్ వ్యాపారులు ఇరిగేషన్ కెనాల్ ను ధ్వంసం చేసి, వెంచర్ కోసం రోడ్డు నిర్మించినట్లు ఆ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు కానీ ఇంతవరకు ఆ వ్యక్తులను గుర్తించిది లేదు, చర్యలు లేవు. కానీ రియల్ వ్యాపారం మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండానే దర్జాగా సాగుతోంది.

## తెరవెనుక పెద్దల " హస్తం "

కొందరు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షెట్టిపేట పట్టణానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వెంచర్లు వేస్తూ నిబంధనలను తుంగల్లో తొక్కుతున్నారు. వెంచర్లలో స్లీపింగ్ పార్టనర్స్ గా ఉంటూ రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారుల వద్ద ఎమ్మెల్యే పేరు చెప్పి అజమాయిషీ చెలాయిస్తూ, తాము పెద్ద సర్ కు బాగా దగ్గర మనుషులం, అర్థం చేసుకో, చూసి చూడనట్టు ఉండు. మా మాట వినకపోతే ట్రాన్స్ఫర్ అయిపోతావ్ అంటూ ఉద్యోగులను బెదిరిస్తున్నట్టు సమాచారం. కొందరు లంచగొండి అధికారులు అధికార పార్టీ నాయకులకు సపోర్ట్ చేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ రియల్ వ్యాపారుల ధన దాహానికి సామాన్యుడు ఓ గుంట భూమిని కూడా కొనుగోలు చేయలేని దుస్థితి మండలంలో తాండవిస్తోంది. సబ్ రిజిస్టర్ , ఎమ్మార్వో కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెప్పిందే వేదవాక్కుగా పట్టాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

**- మొత్కూరి నారాయణ గౌడ్, బీ ఎస్ పి మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు**



ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలి కొందరు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చలవిడిగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. అనుమతులను పట్టించుకోకుండా ప్రభుత్వ భూములను కూడా వెంచర్లు వేసి అమ్ముకుంటున్నారు. తహసీల్దార్, మున్సిపల్ కమీషనర్, ఇరిగేషన్ డీ ఈ లు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న కూడా పట్టించుకోవడం లేదు. సర్వే నెంబర్ 60లో ప్రభుత్వం గోదాము నిర్మించాలని ప్రతిపాదనలు చేసింది. దాని పక్కనే ఉన్నటువంటి సర్వే నెంబర్ 59 లో వెంచర్ వేసి ప్రభుత్వ భూమిని రియల్ వ్యాపారులు కలుపుకున్నట్లు తెలుస్తోంది. ఈ భూమిపై రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు దృష్టి పెడితే ప్రభుత్వ భూమిని రక్షించిన వారవుతారు.

## వ్యాధుల నియంత్రణపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ చికెన్ గున్యా ప్రజలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ జ్వరం బాధితులకు తమ పరిధిలోనే వైద్య సేవలు అందించాలని, రక్త పరీక్ష కిట్లు, మందులు అందుబాబులో ఉంచాలని తెలిపారు. వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వ్యాధులు ప్రజలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అత ఆరోగ్య దార్యకర్తల ద్వారా ఇంటింటికి తిరిగి (ఫ్రైడే డే నిర్వహించేలా చైతన్యపరచాలని, నివాస పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన జ్వరం వార్షితుల వివరాలను మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని, తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రజలే అవకాశం ఉన్న హైరిస్క్ ప్రాంతాలలో ఫాగింగ్, అయిల్ బాల్స్ పివికారీ కార్యక్రమాలు చేపట్టాలని, యాంటీ బ్వారాలను నిరోధించేందుకు ఇంటి చుట్టూ, పరిసర ప్రాంతాలలోని నీటి నిల్వలను తొలగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీటి వనరులలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. సంక్షేమశాఖల అధికారులు తమ వరిధిలోని వసతి గృహాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేసేలా దృష్టి సాధించాలని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేకంగా జ్వరం వార్డును ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ సామాజిక అనుపత్రులలో సైతం తగు చర్యలు తీసుకోవాలని, వైద్య శిబిరాలలో, వసతిగృహాలలో కాలపరిమితి ముగిసిన మందులను ఉంచకూడదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుమత్రులలో పాము, తేలు, గుర్క కాటు మందులను అందుబాటులో ఉంచాలని, జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో ఎపిడమిక్ టీమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జ్వరం కేసులు అధికంగా నమోదవుతున్నందున వార్డుల వారిగా చర్యలు నేపట్టాలని, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాల ఆర్.ఎం.ఓ.వివరాలు, మొబైల్ నంబర్లు ఆయా ఆసుపత్రులలో ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. పారిశుద్ధ్యం, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై మున్సిపాలిటీలు, గ్రామాలలో ప్రజలకు తెలిసే విధంగా టాం-బాం నిర్వహించాలని, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను నిబంధనల ప్రకారం త్వరగా భర్తీ చేసి. ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య-ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, సబ్-యూనిట్ అధికారులు, వైద్యాధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో బడి బాట కార్యక్రమాన్ని

## పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యంగా బాలికలు ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో బడిబాట కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, ఐ. కె. పి. ఎ. పి. ఎం., ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ., ఎస్. ఐ. లతో కూడిన మండల కమిటీలు ఏర్పాటు చేసి వారికి కొన్ని పాఠశాలలను పర్యవేక్షణ కొరకు అప్పగించాలని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవాలని, బడిబాట కార్యక్రమం ద్వారా అర్హత కలిగి 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు బడిలో ఉండే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మాస్టర్ మైండ్స్ ద్వారా నిర్వహించే ఆన్లైన్ తరగతులకు గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, షెడ్యూల్డ్ కుడాల అభివృద్ధి శాఖ ఉపాసంచాలకు సజీవన్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నబీమ్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలో శుద్ధ జల ప్లాంట్ ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ గ్రామంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శుద్ధ జలాన్ని అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం





ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన శుద్ధ జల ప్లాంట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి ఉపయోగకరంగా శుద్ధ జల ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఇటీవల పొరుగు సేవల పద్ధతిలో ఎంపికైన వారి ధృవపత్రాలను పరిశీలించారు. వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**మొదటి పేజీ తరువాయి..**

అంశం పై డిల్లీలో వివిధ రాష్ట్రాలలో సైబర్ క్రైమ్ పై పనిచేసే పోలీసు సిబ్బందికి గత నెల 19వ తారీఖు నుండి 30వ తారీఖు వరకు 15 రోజుల పాటు దేశంలోని పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు పోలీసు సిబ్బంది పి గోపికృష్ణ - రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్,ఎం ఏ రియాజ్ - సైబర్ ల్యాబ్ కానిస్టేబుల్,జి త్రిశూల్ - సైబర్ ల్యాబ్ కానిస్టేబుల్ పాల్గొని శిక్షణ కేంద్రం నందు ముగ్గురిని మూడు వివిధ గ్రూపుల నందు ఉంచి అందజేసిన శిక్షణలో సిటిఎఫ్ (capture the flags ) పరీక్ష నందు పరీక్షలు నిర్వహించగా, ఏం ఏ రియాస్ నాయకత్వం వహించిన బృంద దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ ఆధ్వర్యంలోని బృందం రెండవ స్థానం, త్రిశూల్ ఆధ్వర్యంలోని బృందం మూడవ స్థానాన్ని సంపాదించడం జరిగిందని, ఈ సందర్భంగా పోలీస్కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఆహ్వానించి, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. దేశంలోనే ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను శిఖర స్థాయికి చేసినందుకు ప్రశంసించారు. జిల్లాలో పోలీసు సిబ్బంది ప్రస్తుతం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి కృషి చేయాలని తెలిపారు.

## నీటి సంరక్షణ కొరకు జల్ సంచాయ్ - జన్ భగీదారి

### - జల్ శక్తి శాఖ మంత్రి సి.ఆర్.పాటిల్

**మొదటి పేజీ తరువాయి...**

సంరక్షణను జాతీయ ప్రాధాన్యతగా మార్చాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ సంచాయ్ - జన్ భగీదారి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, నీటి నిర్వహణలో సమాజ ప్రమేయం ఎంతో ముఖ్యమని, ప్రజలంతా స్వచ్ఛందంగా నీటిని పొదుపు చేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి నీటి వనరు విలువ, సురక్షితమైన త్రాగునీటి వినియోగం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టడం అంశాలపై ప్రతి ఒక్కరికి తెలియజేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి వనరుల రక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంటింటికి ఇంకుడు గుంతలు, సామాజిక ఇంకుడు గుంతలను వినియోగించడం ద్వారా వర్షపు నీటిని కాపాడుతూ భూగర్భ జల శాతాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు.

### రైతులకు విత్తన వినియోగంపై

## అవగాహన కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యా బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

రానున్న వానాకాలం పంటల సాగులో రైతులకు విత్తన వినియోగంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పనతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు, రిటైలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం పంటల సాగులో విత్తనాలు, ఎరువులు,క్రిమిసంహారక మందుల కొనుగోలు, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సీజన్లో పంట సాగుకు అవసరమైన వరి, పత్తి విత్తనాల లభ్యతను పరిశీలించుకొని ఏదైనా కొరత ఉన్నట్లయితే ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. వర్షాలు, విత్తనాలు నాటడం, ఎరువుల వినియోగం అంశాలపై రైతులకు అవసరమైన మెళకువలను అందించాలని, నకిలీ /నిషేధిత విత్తనాలు, ఎరువుల వినియోగం కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. విత్తనాలు, ఎరువుల దుకాణాలలో రైతులు కొనుగోలు చేసిన సమయంలో సంబంధిత అంశాలతో కూడిన రశీదు జారీ చేయాలని, ప్రతి షాపులో ఉన్న నిల్వలు, విక్రయ వివరాలు,రిజిస్టర్లో నమోదు చేయాలని, రైతులకు తెలిసే విధంగా ధరల పట్టిక, పూర్తి వివరాలు నోటీస్ బోర్డు ద్వారా ప్రదర్శించాలని తెలిపారు. ఈ-పాస్ యంత్రంలో నమోదు చేసి ప్రకారం నిల్వలు ఉండాలని, ఎలాంటి తేడాలు ఉండకూడదని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఒక్కసారిగా విక్రయించకుండా అవసరం తెలుసుకొని తదనుగుణంగా విక్రయాలు జరుపాలని తెలిపారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల విక్రయ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత గల రైతులకు మాత్రమే విక్రయించాలని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపుగా పత్తి విత్తనాలు అందించడం జరిగిందని, సరిపడా నిల్వలు ఉన్నాయని. అవసరమైన రైతులు తీసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందులు మాత్రమే విక్రయించాలని,సకిలీ / నిషేధిత అంశాలను విక్రయించినట్లయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు రెవెన్యు గ్రామ

## సభలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్ :** నేరడిగొండ మండలం అరెపల్లి, ఇచ్చోడ మండలం ఆడేగాం కే లలో మంగళవారం భూ భారతి రెవెన్యు సదస్సులలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలసి దరఖాస్తులను పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూ భారతి




రెవెన్యూ చట్టం -2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు జూన్ 3 వ తేదీ నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ గ్రామస్తులకు వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో భోరజ్ మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు,ఈ సారి రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించి ఉదయం 9నుండి4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని,ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి టామ్ టామ్ ద్వారా ప్రజలకు సమాచారం అందించడం జరిగిందన్నారు,ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డేస్కులను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా దరఖాస్తు దారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు,జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేవిధంగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలను ఏమైన ఉంటే పరిష్కరించుకోవాలని, అధికారులు మీ గ్రామాలకు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారని, గ్రామ ప్రజలు వెంటనే అక్కడికక్కడే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని , అధికారులు గ్రామాల్లో ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు మీ గ్రామాల్లోనే ఉంటారు గనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 0ఎర్కొన్నారు.ఈ సదస్సులో నేరడిగొండ, ఇచ్చోడ మండలాల తహసీల్దార్లు, కలిమ్ సత్యనారాయణ, పంచాయితి సెక్రటరి, ఆపరేటర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### - మండలంలో దరఖాస్తులు చేసుకున్న 44 మంది రైతులు

**బెల్లంపల్లి, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు బట్వాన్ పల్లి, అంకుశం గ్రామాల్లో జరిగాయి. ఈ రెండు గ్రామాలకు చెందిన రైతులు మొత్తం 44 దరఖాస్తులు చేసుకున్నారు. ఎక్కువగా 9 మంది రైతులు సర్వే నంబర్ల మిస్సింగ్, మరో 9 మంది అసైన్డ్ భూములు పట్టా చేయాలని దరఖాస్తులు చేసుకున్నారు. మండలంలోని అంకుశం



గ్రామంలో రెవెన్యూ తహసిల్దార్ కృష్ణ, బట్వాన్ పల్లిలో డిప్యూటీ తహసిల్దార్ హమీద్ ల పర్యవేక్షణలో జరిగాయి. అంతే కాకుండా మ్యుటేషన్ పెండింగ్ 1,డీ ఎస్ పెండింగ్ 2,ల్యాండ్ నేచర్ పట్టా 1, నేమ్ కరెక్షన్ 2, పట్టాలో ఎక్స్ట్రా భూమి చేర్పించు, ముటేషన్ 8, సాదా బైనామా 7,దరఖాస్తులు చేసుకున్నారు. వీటన్నిటిని పాత రికార్డుల ఆధారంగా పరిశీలించి ఈ సమస్యలు పరిష్కరిస్తామని, తమ పరిధిలో లేని భూసమస్యలను ఆర్డీవో, జిల్లా కలెక్టర్ లకు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్, మురళీధర్ రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల కోసమే భూభారతి... ఎమ్మార్వో రాజ్ మోహన్

**తలమడుగు జూన్ 3 సూర్య మేజర్ న్యూస్:**

మండల ప్రజలు భూ సమస్యలు ఏవైనా ఉంటే మీ గ్రామాల కె రెవెన్యూ అధికారులు భూ భారతి సరస్సు ద్వారా విచ్చేస్తున్నారు ప్రతి ఒక్కరు మీ సమస్యలను రెవెన్యూ అధికారులకు వివరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ రాజ్ మోహన్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 3 నుంచి 20వ తారీకు వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా రెవెన్యూ గ్రామ సభలను నిర్వహించబోతోంది అందులో భాగంగా మొదటి రోజు మంగళవారం తలమడుగు మండలంలోని కోసాయి మరియు రుయ్యాడి గ్రామాలలో రెవెన్యూ గ్రామ సదస్సును నిర్వహించడం జరిగింది. ఆ గ్రామ రైతులు ఏళ్ల తరబడి భూ సమస్యలపై బాధపడుతున్న వారందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు వారి భూ సమస్యలపై వినతి పత్రాన్ని మరియు ఆ సమస్యలను మాకు వివరించడం జరిగిందని ఎమ్మార్వో రాజ్ మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

బడి వయస్సు గల పిల్లలు, బడి బయట పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండే విధంగా ప్రొ. జయశంకర్ బడివాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి పంచాయతీ,గ్రామీణాభివృద్ధి,విద్య,షెడ్యూల్డ్ కులముల సహకార,అభివృద్ధి, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల అభివృద్ధి,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో బడిబాట కార్యక్రమ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ వరకు జరగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ నెల 8వ తేదీన అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా నేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో నేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, స్వయం సహాయక సంఘాలు,ఏ.ఏ.సి.పి.సభ్యులు, ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, పాత విద్యార్థుల భాగస్వామ్యంతో మారుమూల ప్రాంతాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. 7వ తేదీన ఇంటింటిని సందర్శించి బడి వయస్సు పిల్లలను నమోదు చేయాలని జాబితా తయారు



చేయాలని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చర్పించాలని,పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించాలని,భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రము పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండని,బడిబాట కార్యక్రమం ఆవత్వకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయాలని, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక, కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించాలని తెలిపారు. 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, బాలసభల కార్యక్రమాలు నిర్వహించాలని,16వ తేదీన అక్షరాభ్యాస మెరుగుదల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉత్సాహపరుస్తూ సబ్జెక్టుల వారిగా రంగురంగుల పోస్టర్లతో తరగతి గదులను ఆకర్షణీయంగా తయారు చేయాలని,పిల్లలకు సరళమైన, సరదా కథలు వినిపించాలని, గ్రామాలలో విద్య ఆవశ్వరతను తెలియజేసేలా ప్రకార్థులతో ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు.17వ తేదీన సమ్మిళిత బాలికా విద్యా దినోత్సవాన్ని నిర్వహించాలని, భవిష్యత్ ప్రణాళికలు, బాల్య వివాహాలు, పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి తగు సౌకర్యాలు కల్పించి భవిత కేంద్రాలు, పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, 100 శాతం బడి వయస్సు గల పిల్లలు పాఠశాలలో ఉండేలా నూడాలని తెలిపారు. 28వ తేదీన తరగతుల డిజిటలైజేషన్, మొక్కల పెంపకం అంశాలను నిర్వహించాలని, 19వ తేదీన క్రీడా దినోత్సవాన్ని నిర్వహించాలని తెలిపారు, జిల్లా, మండల, పాఠశాల స్థాయిలలో బడిబాట టెస్టును ఏర్పాటు చేయాలని, స్థాయిల వారిగా ఇన్చార్జ్లను నియమించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిశ్రమలలో, ఇటుక బట్టీలలో హోటళ్లలో పని చేసే బాల కార్మికులను గుర్తించాలని, ముఖ్యంగా బాలికలు ప్రతి ఇధుమా పాఠశాలలో ఉండేలా డేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి, ఆశ,లరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ఉండే ప్రజాప్రతినిధులు, కుల "పెద్దలు, స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవాలని, ఐడిజాల కార్యక్రమం ద్వారా అర్హత కలిగి 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు బడిలో ఉండే విధంగా సమన్వయంతో కృషి నేయాలని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుద్ధ్యం నిర్వహించి క్లీనింగ్ పాగర్ పినికారీ చేయాలని, పాఠశాలలు పునఃప్రారంభం నుండే వార్షిక ఫలితాలపై దృష్టి సారిస్తూ కార్యచరణ ప్రకారంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన నేయాలని, ఉపాధ్యాయుల పనితీరుపై క్షస్టర్లుగా విభజించి సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడం. జరుగుతుందని, ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహింని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టండి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్లు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన చర్చించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో నిమగ్నమైన ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, బాధ్యతల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రాధాన్యత గల ప్రాంతాల్లో డ్రెయిన్లు పూర్తిగా శుభ్రపరచాలని, నీటి నిల్వలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో పాల్గొనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, పని ప్రమాణానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మలేరియా దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ స్ప్రే చేయాలనీ ఆదేశించారు.గ్రామ, వార్డు వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల



ద్వారా ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అలాగే పాఠశాలలు, హాస్టళ్లు, ఆంగన్వాడీ కేంద్రాల పునః ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు, బడి బాట కార్యక్రమం, చిన్న మరమ్మత్తులు, యూనిఫాం కుట్టింపు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా చర్చించారు.
వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు అదనపు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈ ఓ గోవింద్, పి డి డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డి పి ఓ శ్రీనివాస్, డి ఈ ఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

**బేల, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రాన్ని మంగళవారం మండల తహసీల్దార్ రఘునాథ్ రావ్, వ్యవసాయ అధికారి సాయి తేజా రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రఘునాథ్ రావ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు జిల్లా కేంద్రానికి, మహారాష్ట్రకు వెళ్లే



వారిని,మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ సేవను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగిపోయాయని అన్నారు. మండల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ సేవ నిర్వాకుడు అమూల్, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో 28 వేల 328 మంది రైతుల ఖాతాలలో

# 315 కోట్ల రూపాయల జమ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్03,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం



జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 28 వేల 328 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 93 వేల 323 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 315 కోట్ల 12 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 313 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 2 వేల నుండి 4 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 90 లారీల ద్వారా 2 వేల నుండి 3 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జన చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## సదర్మాట్ కాలువకు మరమ్మతులు చేయండి

**కడెం,జూన్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ మండలాల్లోని వ్యవసాయ భూములకు ఆధారమైన సధర్మాట్ కాలువకు ఆదిలోని ఆటంకాలు



ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సదర్మాట్ కాలువ మేడమ్ పల్లి శివారు నుంచి ప్రారంభమై సుర్జాపూర్, మస్కాపూర్, ఖానాపూర్, దిలావర్పూర్ గోడలపంపు, ఎల్లాపూర్ మీదుగా కడెం , దస్తురాబాద్ మండలాలకు చేరుతుంది. అయితే కడెం మండలంలోని లింగాపూర్ గ్రామం వద్ద కాలువకి ఒకవైపు ఒడ్డు కూలిపోయి , కొన్ని రోజులు గడుస్తున్న అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు అని రైతులు వాపోతున్నారు. ఓ వైపు వర్షాలు పడుతూ, వర్షాకాలం ప్రారంభమైనట్లు కనపడుతున్న అధికారులు కాలువ మరమ్మత్తులను చేయకుండా ఎందుకు ఉంటున్నారో అర్థం కావట్లేదు అంటున్నారు రైతులు. మళ్ళీ వర్షాలు పడి అధికారులు నీటిని కాలువ గుండా వదిలితే, అప్పుడు సమస్యలు ఎక్కువ అయ్యే అవకాశాలు ఉన్నాయి అని, గత సంవత్సరం గోసంపల్లె కాలువ వద్ద ఏర్పడిన సమస్యను అధికారులు గుర్తుచేసుకుని, అధికారులు ఇకనైనా మొద్దు నిద్రను వీడి కాలువ ఒడ్డు తెగినచోట మరమ్మత్తులు చేయాలని రైతులు కోరుతున్నారు.

## నచ్చన్ఎల్లాపూర్ ప్రిన్సిపాల్ ను సన్మానించిన ఉపాధ్యాయ నాయకులు

**కడెం,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడం మండల కేంద్రంలోని నచ్చన్ ఎలాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ శకుంతలను మంగళవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు. ఇటీవల వెలువడిన రాష్ట్ర స్థాయి ఫలితాలలో పదవ తరగతి, 12వ



తరగతిలో రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస అవార్డు దక్కించుకున్న సందర్భంగా సన్మానించడం జరిగింది అని వారు తెలిపారు. ఇందులో స్థానిక ఉపాధ్యాయ సంఘం మండల నాయకులు , ఎస్సీ , ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడుభూక్యా రాజేష్ నాయక్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, ఉపాధ్యాయ సంఘం నేతలు ఇందూరు నేత, బీర చిన్నయ్య, రాజేశ్వర్ మరియు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయినీలు ఉన్నారు.

## రైతులకు ఉచితంగ్ విత్తనాలు నాటే యంత్రం అందజేత

**తలమడుగు జూన్ 3 సూర్య మేజర్ న్యూస్:**

తలమడుగు మండల కేంద్రంలో మంగళవారం ప్రముఖ విత్తన కంపెనీ అయిన నూజివీడు సీడ్స్ వారు రైతులకు దాదాపు 15000ల విలువగల విత్తనాలు పెట్టే యంత్రాన్ని రైతులకు అందజేశారు.గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కృషీ విజ్ఞాన కేంద్రాల ద్వారా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట సాగు పద్ధతిని రైతులకు పరిచయం చేసి రైతులకు సాగు పద్ధతులను వారి చేన్లలోకి వెళ్లి




వివరిస్తూ రైతులను అధిక సాంద్రత పత్తి సాగు వైపు వెళ్లాలని సూచిస్తున్నారు.ఇందులో భాగంగానే విత్తనాలు విత్తు కోవడం లో కూలీల కొరతను దృష్టిలో ఉంచుకొని కంపెనీ ద్వారా ఈ యంత్రలను రైతులకు అందివ్వడం జరుగుతుందని నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధి రామ్మోహన్ తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామ రైతులు జలం మల్లేష్,మేకల నారాయణ,నల్ల పద్మాకర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు

**జన్నారం, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో ఈనెల మూడు నుంచి 20 వరకు నిర్వహించనున్న భూభారతి రెవెన్యూ సదస్సులు మంగళవారం




ప్రారంభమయ్యాయి. మండలంలో రెండు టీములుగా ఏర్పడి గ్రామ సభలు నిర్వహించారు. రేండ్లగూడలో ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, రాంపూర్లో డిప్యూటీ తాసిల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా ఈ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూభారతి చట్టమని అన్నారు. ఈ గ్రామ సభలలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

## పి సి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**జన్నారం, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్ :**




జన్నారం మండలం తపాలాపూర్ గ్రామానికి చెందిన కొత్తపల్లి మహేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో సమాచారం అందుకున్న పిసిఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆ కుటుంబానికి మంగళవారం 50 కిలోల బియ్యాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఫౌండేషన్ ఉద్దేశమని, ఎలాంటి కష్టాలొచ్చినా వారికి అండగా నిలుస్తామన్నారు. అందజేసిన వారిలో ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, రాజేందర్, అజయ్ కుమార్, సాయి తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర పోటీల్లో ప్రతిభ కనబరిచిన బెల్లంపల్లి విద్యార్థులు - క్రీడాకారులను అభినందించిన రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్.

**బెల్లంపల్లి, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ ఘట్కేసర్ లో మే 31 నుండి జూన్ 2 వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర తైక్వాండో పోటీల్లో బెల్లంపల్లి పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి పలు బహుమతులు గెలుచుకున్నారు. ఈ మేరకు మంగళ వారం పట్టణంలోని రైల్వే ఇన్స్టూట్ లో జరిగిన కార్య క్రమంలో రైల్వే అసిస్టెంట్ డివిజనల్



ఇంజనీర్ ఏ. గోపి క్రీడాకారులను అభినందించారు. సబ్ జూనియర్ కేటగిరీలో సీ.హెచ్ యషిక, వో.శ్రేయన్స్, ఆయుష్ యాదవ్ లు సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ పోటీలకు ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ బుచ్చి రామారావు, జిల్లా సెక్రటరీ మాస్టర్ జి. వెంకట్ స్వామి, కోచ్ జంగేపల్లి అజయ్, రైల్వే ఇన్స్టూట్ సెక్రెటరీ ఒద్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు చేరుకున్న లారీ యజమానుల రిలే నిరాహార దీక్ష

**నస్పూర్ ,జూన్03,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా నస్పూర్ లోని సిసిఐ గోదాం వద్ద కోల్ బెల్ట్




ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది.ఇతర రాష్ట్రాల లారీలు తెప్పించి స్థానికంగా ఉన్న లారీ ఓనర్ల పొట్ట కొడుతున్న సిసిఐ అధికారులు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోల్ బెల్ట్ ఏరియా పరిధిలో స్థానికంగా ఉన్న లారీలకు మాత్రమే లోడింగ్ చేపట్టే చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. లేనిపక్షంలో ఈ దీక్షను ఇంకా ఉధృతం చేసి మాకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అన్నారు.

## జన్నారం ఎస్ఐగా గొల్లపల్లి అనూష

**జన్నారం, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ఎస్సైగా గొల్లపల్లి అనూషను నియమిస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఉత్తర్వులు జారీ



చేశారు. జన్నారం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న గుండేటి రాజ వర్ధన్ ను రామగుండం కమిషనరేట్ కు వేకెన్సీ రిజర్వ్ కు బదిలీ చేశారు. అక్కడ వేకెన్సీ రిజర్వ్ లో విధులు నిర్వహిస్తున్న అనూషను జన్నారం ఎస్సైగా బదిలీ చేశారు. సంవత్సరానికి పైగా జన్నారం ఎస్సైగా రాజవర్ధన్ విధులు నిర్వహిస్తూ ఎలాంటి ఆరోపణలు లేకుండా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుని కాలం గడిపిన విషయం విధితమే. ప్రస్తుత పరిస్థితుల్లో మరో నెల రోజుల తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండడంతో బదిలీ ఉండదని అనుకున్న మండల ప్రజలు ఒక్కసారిగా ఎస్సై రాజవర్ధన్ బదిలీ అయినట్లు ప్రచారం జరగడంతో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజలు అవాక్కయ్యారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడు బదిలీ అవుతారో తెలియని పరిస్థితి ఏర్పడింది. అందులో ముఖ్యంగా పోలీస్ శాఖలో మాత్రం మరీ విచిత్రంగా ఉంటుందనే విషయం తెలిసిందే. జన్నారం ఎస్ఐ గాని నియమితులైన గొల్లపల్లి అనూష రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

## రైతులు స్వయం సమృద్ధి సాధించాలి

**చింతలమానేపల్లి, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

రైతులు విత్తన స్వయం సమృద్ధి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కార్తేషా అన్నారు. నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం.. కార్యక్రమంలో భాగంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను మంగళవారం బాలాజీ అనుకోడ రైతు వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. మండలంలో ఎంపికైన రైతులకు నాణ్యమైన కంది, వరి, పెసర పంటల విత్తనాలను అందజేశారు. ఈ రైతులు విత్తన ఉత్పత్తి చేసి మరో ఏడాది ఇతర రైతులకు అందజేయాలని, ప్రతీ ఏడాది విత్తనాల




కోసం ప్రైవేట్ కంపెనీలపై రైతులు ఆధారపడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రైవేట్ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా విత్తన ఉత్పత్తి చేసుకోవడం ఉత్తమమన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని ఈ కార్యక్రమంలో భాగంగానే విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం- వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించే నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ లు వెంకటేష్, శ్రీలత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రతి పక్షాల దుష్ప్రచారలను తిప్పి కొట్టండి - పెంబిలో కాంగ్రెస్‌పార్టీ సంస్థగత సన్నాహక సమావేశంలో - ఎమ్మెల్యే బొజు

**పెంబి, జూన్ 3,సూర్య మేజర్ న్యూస్:** బూత్ స్థాయి నుండి అసెంబ్లీ స్థాయి దాకా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని అన్నారు.

**నిరుపేదలందకి సంక్షేమపథకాలు అందజేస్తాం**



చేయాలని పీసీసీ పరిశీలకులు ఎండి అవేజ్, చంద్ర శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం పెంబి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి హాజరై మండల కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు.రానున్న స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలని, కార్యకర్తల సంక్షేమం తన బాత్యత అని భరోసా కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని గ్రామ, గ్రామానికి ప్రజల్లోకి



తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. గత ప్రభుత్వం పాలనలో విఫలం అయిందని కెసిఆర్ ది నియంత పాలన అని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని, ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ భూషణ్, నాయకులు తులాల శంకర్, తోకల మహేందర్, స్వామి, సంతోష్, టీకాజీ, అంబాజీ, ఆదిల్, పోషన్న ఆయా గ్రామాల నుండి వచ్చిన ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మార్వో శ్రీదేవి

**సారంగాపూర్, జూన్ 3,సూర్య మేజర్ న్యూస్:** రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని సారంగాపూర్ మండల ఎమ్మార్వో శ్రీదేవి తెలిపారు. మండలంలోని కంకట వైకుంతపుర్ గ్రామలలో మంగళవారం రోజు భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించినట్లు ఆమె తెలిపారు.



మండలంలోని అన్ని గ్రామాలలో జూన్ 3వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. బుధవారం రోజు తాంద్ర, వంజర్ గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటామని ఆమె వెల్లడించారు. కంకట గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో సిబ్బంది సుమన్, స్వప్న, నాయకులు సాహెబ్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారని సారంగాపూర్ మండల ఎమ్మార్వో శ్రీదేవి తెలిపారు.

## ధాత్రి మూవీ పోస్టర్ విడుదల

**నస్పూర్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల నగరంలోని నస్పూర్ ప్రాంతవాసి లక్కీ వెంకట్ తన బాల్యం నుండి తీవ్ర కృషి పట్టుదలతో అహర్నిశలు కష్టపడి “ధాత్రి“ సినిమాలో హీరోగా నటించి తన సత్తా చాటుకున్నాడు. ఈ సందర్భంగా ధాత్రి సినిమా పోస్టర్ విడుదలను కొమురవెల్లి ప్రాంతంలోని ద్వారకా



రిసార్ట్ లో నిన్న సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కామ్ ప్రొడ్యూసర్ పయ్యావుల గిరి, హీరో లక్కీ వెంకట్, హీరోయిన్ ఆధ్యా శర్మ , జబర్దస్త్ నటుడు జీవన్, నటి రోహిణి, మ్యూజిక్ డైరెక్టర్, నవనీత్, నటుడు ఉప్పులేటి రవి ఇతర ఆర్టిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

**సారంగాపూర్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:** సారంగాపూర్ మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి. కిరణ్ కుమార్, ఉప అధ్యక్షులుగా ఏ.రాజేందర్, డి.సరిత, జనరల్ సెక్రెటరీగా



కే.సుధాకర్, క్యాషియర్‌గా జి.గోపికృష్ణ, ప్రేమలత, మీడియా సలహాదారులుగా యు. కృష్ణ,ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఎన్నికైన కమిటీ సభ్యులను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి సన్మానించరు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిరణ్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పంచాయతీ కార్యదర్శుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

## లారీ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

**సారంగాపూర్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని డ్యాంగపూర్ గ్రామ కల్వర్టు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు సారంగాపూర్ మండల ఎస్సై సల్ల శ్రీకాంత్ తెలిపారు.నిర్మల్ పట్టణానికి చెందిన గుగ్లోత్ శశికాంత్,నిర్మల్ నుండి స్కూటీపై అదిలాబాద్ వైపు వెళ్తుండగా



ఎదురుగా నిర్మల్ వైపు వస్తున్నా లారీ ఢీకొనడంతో స్కూటీ పై ఉన్న శశికాంత్ తో పాటు శశికాంత్ అమ్మానాన్న పల్సిరాం,శావంతాబాయి లకు తీవ్ర గాయాలైనట్లు అయన వెల్లడించారు.ఎదురుగా వచ్చిన లారీ డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడపడంతో లారీ స్కూటీని ఢీకొని ముగ్గురికి కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలు అయినట్లు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ తిరుపతి పైన కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## గుంత తవ్వారు! మరిచారు! పొంచి ఉన్న ప్రమాదం?

- పట్టించుకోని సంబంధిత అధికారులు.
- ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా ?

**కాగజ్నగర్ ,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని లారీ చౌరస్తా వద్ద రోడ్డు పక్కనే గత కొన్ని రోజులుగా గుంత ప్రమాదకరంగా ఉంది. సంబంధిత అధికారులు



చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ గుంత వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా ప్రమాదశాత్తు అందులో పడితే మాత్రం ప్రాణాలు గాలిలో కలిసినట్లే. ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రధాన చౌరస్తా వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కాగజ్ నగర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**సోన్, జూన్ 3 సూర్య మేజర్ న్యూస్:** వచ్చే నూతన విద్యా సంవత్సరం కొరకు సోన్ మండలంలోని అన్ని పాఠశాలలకు సోన్ ఉన్నత పాఠశాలలో ఒకటి నుండి పదవ తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాలను మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో గత సంవత్సరం నకు సంబంధించిన పాత పాఠ్యపుస్తకాలను భద్రపరిచి టెక్స్ట్ బుక్స్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్ట్రాంగ్ టీచర్స్ ప్రసాద్, రాజేశ్వర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అనసూయ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**దస్తురాబాద్, జులై 3 సూర్య మేజర్ న్యూస్ :** రైతు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం రోజున నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక భవనంలో రైతులకు సబ్సిడీ పై అందజేయనున్న జనుము, జీలుగా



విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల ప్రోత్సాహానికి రైతాంగానికి గాని అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అని కొనియాడారు. రైతు సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్, ఏడిఏ సుజాత మండల వ్యవసాయ అధికారులు స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఆవశ్యకత గురించి అవగాహన ర్యాలీ

**కాగజ్నగర్ ,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం దశాబ్ది వేడుకల్లో భాగంగా యోగ శిక్షకులు జనగామ లక్ష్మణ్,బొజ్జ కళావతి ఆధ్వర్యంలో వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. యోగ చేయడంతో ఏలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని సూచించారు. యోగా చేద్దాం ఆరోగ్యంగా ఉందాం అంటూ నినాదాలు చేశారు. యోగ ప్రతి ఒక్కరికి అవసరమని సూచించారు.

# సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా మిట్టపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక

**రామకృష్ణాపూర్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్:** రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పత్రికా సమావేశ సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జూన్ 1వ తేదిన క్యాతనపెల్లి మున్సిపాల్టీ 3వ పట్టణ మహాసభలు రామకృష్ణాపూర్ లో నిర్వచించడం జరిగింది దీనికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవెన శంకర్ రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొనడం జరిగింది, ముందుగా రాజీవ్ చౌక్ వద్ద నుండి బారి ప్రదర్శన తో ర్యాలీగా బయలుదేరి కమ్యూనిటి హాల్ లో హాల్ మీటింగు నిర్వచించడం జరిగింది ఈ సంధర్భంగా 100 సంవత్సరాల పార్టీ ప్రస్థానం సాధించిన హక్కులు వివరిస్తూ దేశ రాజకీయాల గురించి మాట్లాడడం జరిగింది అనంతరం 80 మంది ప్రతినిధులతో ప్రతినిధుల సమావేశం నిర్వహించి 45 మంది పట్టణ కౌన్సిల్ 17 మంది కార్యవర్గం ఎన్నిక చేసి పట్టణ కార్యదర్శి గా మిట్టపల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ మహాసభలో చేసిన తీర్మానాలను జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రకటించటం జరిగినది. క్యాతనపల్లి మున్సిపాల్టీ లొ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి, ప్రైమరీ హెల్త్ సెంటర్లో సిబ్బందిని నియమించాలి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గతంలో కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని నిరుపేదలకు మనిషికి 200 గజాల చొప్పున ఇవ్వాలి, అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి, ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీద స్ట్రీట్ లైట్స్ ఏర్పాటటు చేయాలి. సింగరేణి ఠాగూర్ స్టేడియంలో అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ జిమ్ ఏర్పాటు చేయాలి, రిటైర్డ్ కార్మికులకు సింగరేణి క్వార్టర్లు ఇవ్వాలి, నాగపూర్ ప్యాసింజర్‌రవీంద్ర ఖని స్టేషన్లో హల్టింగ్ ఇవ్వాలి, గ్రామాలకు సంబంధించి అన్ని వార్డులలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి, జీవో 76 లో ఆగిన పట్టాలను ఇవ్వాలి, ఆసరా పెన్షన్లు బ్యాంకుల ద్వారా




ఇవ్వాలి గ్రంధాలయాన్ని ఏర్పాటు చేయాలి, ఆర్కే పి నుండి మంచిర్యాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి, ఆర్కేపీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి గద్దరాగడి, భగత్ సింగ్ నగర్ ఏరియాలో ఉన్న హై టెన్షన్ వైర్లు తొలగించాలి, సింగరేణి యాజమాన్యం అండర్ గ్రౌండ్ మైన్స్ తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి, పై తీర్మానాలను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని ప్రజా ప్రతినిధులు కూడా స్పందించి పై సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా ఎన్నికైన మిట్టపల్లి శ్రీనివాస్ కి పట్టణ సమితి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మీట్టపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పట్టణ కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి పట్టణ కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా మహాసభల విజయవంతం కృషిచేసిన పార్టీ శ్రేణులకు సానుభూతిపరులకు ఆర్థికంగా సహకరించిన పూర ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ,వనం సత్యనారాయణ, మిట్టపల్లి పౌలు ,నక్క వెంకటస్వామి కాదండి సాంబయ్య ఎగుడ మొండి ,మాదాస్ శంకర్, మారపల్లి రవి ,బోయబోతుల కొమురయ్య ,గురువయ్య కె దేవానంద్ , మురళి కౌడగాని సాంబయ్య, మామిడి గోపి చీర్ల ముకుంద రెడ్డి గంగదారి మల్లయ్య మోతే రాయాలింగు పొతర్ల రాములు ఈరవేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీసు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్పీ

**కాగజ్నగర్ ,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:** ఇటీవల అనారోగ్యం తో మరణించిన హెడ్ కానిస్టేబుల్ రాథోడ్ గణేష్ నాయక్ కుటుంబ సభ్యులకు 1,65,000 రూపాయలు విలువ చేసే చెక్ ను అందజేసిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు. పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం : జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన రాథోడ్ గణేష్ నాయక్ (1990 బ్యాచ్) తేది 04.04.2025 న అనారోగ్యం తో మరణించగా ఆయన సతీమణి మరియు కూతురికి, కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా అందించవలసిన 1,65,000/- రూపాయల విలువ చేసే చెక్కు ను ఈ రోజు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జిల్లా పోలీస్




కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ లోని సిబ్బంది అందరూ పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ పెద్దయ్య , జిల్లా పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ కో-ఆర్డినేటర్ జఫరుద్దీన్, ఆర్.ఐ ఎం.టీ అంజన్న లు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం



**కాగజ్నగర్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం లో ఏపిఎం ముక్తేశ్వర్ తలకిందులుగా జెండాను ఆవిష్కరించారు. జెండా పూర్తిగా తలకిందులుగా ఎగిరేసి కనీసం తప్పుగా ఎగిరేశామనే ఆలోచన లేకుండా జాతీయ గీతం ఆలపించారు. అయినప్పటికి తప్పును గుర్తించలేదు. ఐదు నిమిషాల తరువాత జెండా తలకిందులుగా ఎగిరేసామని గుర్తించి జెండాను కిందకు దింపి మల్లి జెండా ఎగురవేసాడు. జాతీయ జెండాకు ఇంత పెద్ద అవమానం జరిగిన తాను ఏమి తప్పు చేయనట్లు వ్యవహరించిన తీరుతో పలువురు అవాక్కయ్యారు. జాతీయ జెండాకు ఇంతటి అవమానం చేసిన ఏపిఎంపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల వాసులు డిమాండ్ చేస్తున్నారు..

# రెగ్యులర్ అధికారులను నియమించాలి

– విద్యా సంవత్సరం ప్రారంభం కి ముందే రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలి

– విద్యాశాఖ అధికారిని నియమించకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తాం

**కాగజ్నగర్ ,జూన్ 3,సూర్య మేజర్ న్యూస్:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్ అధికారులు లేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి ( డి ఈ ఓ)మైనార్టీ గురుకుల జిల్లా అధికారి,(డి ఎం డబ్ల్యు ఓ )జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి,(బి బి సి డబ్ల్యూ ఓ)జిల్లా ఉపాధి కల్పనాధికారి జిల్లా క్రీడా అధికారి(డి ఎస్ ఓ )జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డి ఐ ఈ ఓ ) ఇలా అనేకంగా జిల్లా





పోస్టులు ఖాళీలు ఉన్నాయి, అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అందరు కూడా ఇన్చార్జిలతో కొనసాగుతున్నారు, దీని ద్వారా జిల్లా యంత్రాంగం ఇంచార్జ్ పాలన ఉండడం ద్వారా ఆ శాఖలలో కావలసిన పనులు జరగడం లేదు, ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి మంచిర్యాల జిల్లా నుంచి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు, విద్యార్థుల పట్ల పర్యవేక్షణ చేయడానికి అధికారి లేకపోవడంతో జిల్లాలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది, ఇంకా కొన్ని శాఖలలో ఇన్చార్జి వ్యవస్థ ఉండడం ద్వారా ఆ ప్రభుత్వ శాఖ కుంటు బడిపోతుంది, అందుకని జిల్లా ఇన్చార్జి మంత్రి స్పందించి రెగ్యులర్ అధికారులని నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాక్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది ఈ విషయమైజిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారులు(డి ఈ ఓ ను) నియమించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేస్తున్నాం, అందుకని వివిధ శాఖల్లో ఇన్చార్జి గా కొనసాగుతున్న అధికారులని వారి యొక్క సొంత శాఖలకు పంపించి రెగ్యులర్ అధికారులని నియమించాలని కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్, గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు కుందూరపు మంజుల తదితరులు పాల్గొన్నారు.

### సాకేర గ్రామంలో గల చెక్ డాం పరిస్థితిని పరిశీలించిన

# మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**సోన్, జూన్ 3 సూర్య మేజర్ న్యూస్:** మండలం లోని సాకేర గ్రామంలో గల చెక్ డాం ను మంగళవారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. ఇటీవల బాంబు పేలుడు ఘటనలో ఈ చెక్ డాం తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. చెక్ డ్యాం నష్టాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు సాగునీటి ప్రాధాన్యతను



దృష్టిలో పెట్టుకుని, తన మంత్రిత్వ కాలంలో ఈ చెక్ డాం నిర్మించినట్లు ఆయన గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో దీన్ని విచక్షణలేకుండా కూల్చి వేయడం బాధాకరమని అన్నారు. ప్రజా ధనం ఖర్చు చేసి నిర్మించిన డ్యామ్‌ను నాశనం చేయడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తుంది. చెక్ డాం కూల్చివేత వల్ల పర్యావరణ సమతుల్యతకు ముప్పు, స్థానిక జీవవైవిధ్యంపై చెడు ప్రభావం పడుతుందని ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల నష్టాన్ని ఉపేక్షించడం సరికాదని వ్యాఖ్యానించారు. చెక్ డ్యామ్‌ను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.